జిల్లా ప్రజానీకానికి వేమిరెడ్డి దంపతుల

మహా శివరాత్రి శుభాకాంక్షలు

నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త శివం అంటే చైతన్యమని శివుడు లింగాకారంలో ఉద్భవించిన పవిత్ర దినం మహాశివరాత్రి సందర్భంగా నెల్లూరు జిల్లా ప్రజలుకు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అభిషేక ప్రియుడైన శివుడు ఆది దేవుడని కోరిన వరాలిచ్చే భోళా శంకరుడి అనుగ్రహంతో ప్రజల జీవితాలు ఆనందమయం కావాలని ఒక ప్రకటనలో ఆకాంక్షించారు. శివరాత్రి నాడు భక్తి శ్రద్ధలతో జాగరణ చేసి పరమేశ్వరుడిని ఆరాధించాలని కోరారు. ఆలయాలు హర హర మహాదేవ నినాదాలతో మారుమ్రోగాలని పిలుపునిచ్చారు. శివతత్వం సర్వ మానావాళికి సదా అనుసరణీయమని వేమిరెడ్డి దంపతులు పేర్కొన్నారు. శుభాలు కలిగించే ఆ శంకరుడి అనుగ్రహంతో నెల్లూరు జిల్లా పాడి పంటలతో సుభిక్షంగా వుండాలని ఆకాంక్షించారు.

అరాచకాలు, అక్రమకేసులకు భయపడేదిలేదు..!

కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి, ఫిబ్రవరి25 ప్రభాతవార్త టిడిపి నేతలు చేస్తున్న అరాచకాలు, అక్రమకేసులకు భయపడేదేలేదని వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వైసిపి నేతలకు, కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. కావలి సబ్‌జైల్‌లో ఉన్న బోగోలుమండలం కోళ్లదిన్నె గ్రామానికి చెందిన వైసిపినేతలను మంగళవారం మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం సబ్‌జైల్ వెలుపల మీడియాతో ఆయన మాట్లాడారు. కోళ్లదిన్నె గ్రామంలో వైసిపినేతలపై దాడిచేయడమే కాకుండా 307 సెక్షన్‌లతో కేసులు నమోదుచేశారన్నారు. 20 రోజులుగా వైసిపి కార్యకర్తలు కావలి సబ్‌జైల్‌లో మగ్గుతున్నారన్నారు. కావలి నియోజకవర్గంలో అభివృద్ధిమాట పక్కనపెడితే అక్రమ కేసులు, కుటుంబాల్లో కలహాలు పెట్టడం చాలా బాధాకరమన్నారు. "దేవుడు పైనుంచి చూస్తు న్నాడు... భగవంతుడు శిక్షిస్తాడు" అని ఆయన తెలిపారు. రానున్న మా పాలనలో ఎవ్వరిని వది లిపెట్టేదిలేదని ఆయన హెచ్చరికలు చేశారు. మా నాయకుడు మాజీ ముఖ్యమంత్రి జగనన్నకూడా ఇదే చెబుతున్నారన్నారు. కక్షలు, కార్పణ్యాలకు స్వస్తిచెప్పి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలన్నారు. తెలుగుదేశం పాలనలో రైతులు మోసపోయారన్నారు. నాసిరకం విత్తనాలతో దిగుబడి తగ్గిందన్నారు. ఎరువులు అందడంలేదన్నారు. ఆర్‌బికె సెంటర్లను సద్వినియోగం చేసుకోవడంలేదన్నారు. రైతులకు గిట్టుబాటుధర తగ్గిందన్నారు. అప్పుడే ఈ ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందన్నారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలన్నారు. వైసిపిపాలనలో రామాయపట్నం పోర్టు, ఫిషింగ్ హార్బర్‌ను పూర్తిచేయడం జరిగిందన్నారు. అనుబంధ పరిశ్రమలు రావాలని ఆ రోజు తాను ప్రతిపాదనలు పెట్టడం జరిగిందన్నారు. కావలి తీరప్రాంత రైతుల పొట్టలుకొట్టొద్దని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి తెలిపారు. బలవంతపు భూసేకరణ మంచిదికాదన్నారు. తీరప్రాంతరైతులకు సరైన పరిహారం చెల్లించాలన్నారు. ప్రతిఒక్కటి చూస్తాఉంటామని, చట్టపరంగా ఎదుర్కొంటామని ఆయన తెలిపారు. ఆయన వెంట బోగోలు వైసిపి మండల అధ్యక్షుడు వీరరఘుయాదవ్, కావలి వైసిపిపట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, మాజీ ఎఎంసి ఛైర్మన్ సన్నెబోయిన ప్రసాద్‌యాదవ్, వైసిపినేత గంధం ప్రసన్నాంజనేయులు, బోగోలు, కావలి

నగరాభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన బడ్జెట్ రూపకల్పన

మేయర్ స్రవంతి జయవర్ధన్

నెల్లూరు కార్పొరేషన్,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త: నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజనుల్లో అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించేలా నూతన బడ్జెట్ ను రూపొందించేందుకు కృషి చేస్తున్నామని కార్పొరేషన్ మేయర్ పొట్లూరి స్రవంతి పేర్కొన్నారు. నగరపాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులతో బడ్జెట్ రూపకల్పన సమావేశాన్ని మేయర్ చాంబర్లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 202526 ఆర్థిక సంవత్సరానికి గాను నగరపాలక సంస్థకు బడ్జెట్ కేటాయింపులో భాగంగా అన్ని విభాగాల అధికారుల సలహాలు, సూచనలు తీసుకొని తుది మెరుగులు దిద్దుతున్నామని తెలిపారు. నగర వ్యాప్తంగా మౌలికసదుపాయాల కల్పనకు నూతనబడ్జెట్ లో ప్రాధాన్యత కల్పించనున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నగరపాలక సంస్థబడ్జెట్ కేటాయింపులు చేపట్టామని, సంక్షేమంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధిని చూపేందుకు ప్రణాళికా బద్ధంగా బడ్జెట్ ను రూపొందించనున్నామని మేయర్ ప్రకటించారు. విభాగాల వారీగా రూపొందించిన బడ్జెట్లో నగరపాలక సంస్థపరిధిలోని అన్ని డివిజనులకు సమాన ప్రాధాన్యం కల్పిస్తూ కేటాయింపులు జరపన్నామని, అందరికీ ఆమోదయోగ్యమైన బడ్జెట్ ను ప్రతిష్టాత్మకంగా రూపొందించి, అమలు చేస్తామని మేయర్‌వెల్లడించారు. నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు

వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయండి: కమిషనర్ సూర్యతేజ

నెల్లూరు కార్పొరేషన్,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త: పట్టణ, పురపాలక సంఘాల పరిధిలో సేకరించిన వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేసి, వ్యర్థాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ లకు తరలించేలా చర్యలు తీసుకోవాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ సూచించారు. ఒంగోలు, కావలి, కందుకూరు, బుచ్చిరెడ్డిపాలెం, అల్లూరు, ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్లతో కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ సమావేశమై వ్యర్థాల నిర్వహణపై ప్రధాన అంశాలను చర్చించారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో రోజువారీ జరిగే వ్యర్థాల ఉత్పత్తి, సేకరణ విధానం గురించి వివరించారు. ప్రస్తుతమున్న విధానంలో తడి, పొడి, హానికరమైన వ్యర్థాలను విడివిడిగా సేకరించడం, వాటిని డంప్ యార్డ్‌కు తరలించే ప్రక్రియను వివరించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో మరో రెండేళ్ల వ్యవధిలో వ్యర్థాల ద్వారా విద్యుత్ ను ఉత్పత్తి చేసే ప్లాంట్‌ను నిర్మించనున్నట్లు తెలియజేశారు. ఆ ప్లాంట్ నిర్మాణం పూర్తయ్యేంతవరకు, నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రస్తుతం సేకరిస్తున్న 7 8 లక్షల టన్నుల వ్యర్థాలను గుంటూరులో నడుస్తున్న విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌కు తరలిస్తున్నట్లు ప్రకటించారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో సేకరించిన వ్యర్థాల తరలింపు కోసం నెల్లూరు నుండి గుంటూరు వరకు 32 టన్నుల సామర్థం గల కంపాక్టర్ వాహనాలను వినియోగించనున్నట్లు కమిషనర్ వివరించారు. సమావేశంలో భాగంగా వ్యర్థాలను తరలించే కంపాక్టర్ వాహనాల వినియోగం, వ్యర్థాలను సేకరించే విధానం, కంపాక్టర్ వాహనాల వినియోగంతో ఖర్చు తగ్గించుకునే విధానాలను, వాహనాల వినియోగంలో ఉన్న సౌలభ్యాన్ని కమిషనర్ ఇతర కమిషనర్లకు వివరణాత్మకంగా అవగాహన కల్పించారు. అనంతరం సమావేశానికి హాజరైన కమిషనర్లతో మాట్లాడుతూ వారి ప్రాంతాల్లో ఉన్న వ్యర్థాల పరిమాణం, రోజువారీ సేకరణ విధానం, ఎంత పరిమాణం మేరకు ప్రతిరోజు సేకరిస్తున్నారు వివరాలను అడిగి తెలుసుకున్నారు.

కండలేరులో 52.188 టీయంసీల నిటిమట్టం

కండలేరుడ్యాం(రాపూరు), ఫిబ్రవరి25ప్రభాతవార్త మండలంలోని కండలేరు జలాశయంలో మంగళవారం ఉదయానికి 52.188 టీయంసీల నిటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. జలశయంనుండి అవుట్‌ఫ్లోగా హెడ్ రెగ్యులేటర్ నుండి 815 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 210 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 210 క్యూసెక్కుల చొప్పున మొత్తం 1235 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

విద్య, వైద్యరంగాల్లో దొడ్ల కుటుంబం సేవలు ప్రసంసనీయం

జిల్లా కలెక్టర్ ఆనంద్

పొదలకూరు,ఫిబ్రవరి25,ప్రభాతవార్త విద్య, వైద్య రంగాల్లో దొడ్ల కుటుంబం సేవలు ప్రసంసనీ యమని జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. మంగళవారం పొదలకూరు మండలం మహ్మదాపురం గ్రామంలో దొడ్ల శేషారెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్)లో భాగంగా నిర్మించిన దొడ్ల శంకరమ్మ హాస్టల్ బ్లాక్‌ను కలెక్టర్ సమక్షంలో ప్రభుత్వానికి అప్పగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోనే ఒక ఆదర్శ పాఠశాలగా మార్చేందుకు అందరూ సహకరించాలన్నారు. హాస్టల్, పక్కనే వున్న జడ్పీ హైస్కూల్, ఎస్‌సి, బిసి వసతి గృహాలను ఒక మాస్టర్‌ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేసి మోడల్‌స్కూల్‌గా తయారుచేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఆధునాతన కంప్యూటర్ ల్యాబ్స్, విశాలమైన క్రీడా మైదానంలో వాలీబాల్, క్రికెట్, బాస్కెట్‌బాల్ కోర్టులు, మోడల్ కిచెన్ వంటి అత్యాధునిక వసతులను విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో ఒక ప్రణాళిక రూపొం దిస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో ఒక మంచి పాఠశాల ఏర్పాటు చేసేందుకు దాతలు, గ్రా మస్థులు, ఉన్నత ఉద్యోగాలు, వ్యాపారాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులందరూ తమ వంతు ప్రయత్నంగా పాఠశాల అభివృద్ధికి ముందుకురావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వపరంగా కూడా అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. సుమారు 800 నుంచి వెయ్యిమంది విద్యార్థుల సంఖ్య ఉండేలా చూసుకోవాలని ఉపాధ్యాయులు, గ్రామస్థులకు సూచించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి విద్యార్థులందరికీ అనుకూలంగా వసతిగృహాలను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. రాబోయే రెండు, మూ డేళ్లలోనే మహ్మదాపురం హైస్కూల్‌ను అత్యున్నత ప్రమాణాలతో మోడల్ స్కూల్‌గా తయారు చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. దొడ్ల డెయిర్కీ చెర్మన్ దొడ్ల శేషారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఏదైనా చేయాలనే తపన వున్న కలెక్టర్ జిల్లాకు రావడం మన అదృష్టంగా చెప్పారు. తాను ఇప్పటివరకు సుమారు 10మంది వరకు కలెక్టర్లను చూశానని, వారందరి కంటే చిన్నవయస్కుడైనా కమిట్‌మెంటు వున్న కలెక్టర్‌ఆనంద్ అని కొనియాడారు. దొడ్ల శంకరమ్మ పేరుతో హాస్టల్ భవనాన్ని నిర్మించి కలెక్టర్‌కు అప్పజెప్పడం చాలా సంతోషంగా వుందన్నారు. కలెక్టర్ సహాయ సహకారాలతో పాఠశాల అభివృద్ధికి మరింత కృషి చేస్తామన్నారు. తొలుత పాఠశాలకు విచ్చేసిన కలెక్టర్‌కు దొడ్ల కుటుంబసభ్యులు, స్థానికులు ఘనస్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ హాస్టల్ గదులను, పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ బిల్డింగ్ నిర్మాణదాతలు, దొడ్లడెయిరీ చెర్మన్ దొడ్ల శేషారెడ్డి, దొడ్ల డెయిరీ ఎండి దొడ్లసునీల్‌రెడ్డి, దొడ్ల సుబ్బారెడ్డి, జిల్లా బీసీ, ఎస్‌సి సంక్షేమ శాఖ అధికారులు వెంకటలక్ష్మమ్మ, శోభారాణి, గోపాల్‌రెడ్డి, స్థానిక గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

భూముల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోండి

మీసేవ, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తుల స్వీకరణ - జాయింట్ కలెక్టర్ కార్తీక్

నెల్లూరు, కలెక్టరేట్, ఫిబ్రవరి.25, ప్రభాతవార్త రాష్ట్రంలో అభ్యంతరం లేని ప్రభుత్వ భూములలో ఇళ్లు నిర్మించుకున్న వారు క్రమబద్ధీకరణ చేసు కోవడానికి ముందుకు రావాలని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ ఒక ప్రకటనలో కోరారు. నిరభ్యంతరకర భూములలో 2019 అక్టోబర్ 10 వ తేదీ కంటే ముందు భూమిని ఆక్రమించుకుని శిదిది స్లాబ్ తో కానీ, రేకులతోగాని ఇల్లు నిర్మించుకుని నివాసం ఉండేవారు రేగులరైజ్ చేసుకోడానికి ఆధారాలతో దరఖాస్తు చేసు కోవాలని కోరారు. మీసేవ,గ్రామ, వార్డు సచివాలయం ద్వారా ఈ ఏడాది డిసెంబర్ 31 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. గుడిసెలు, తాటాకు పూరి ఇళ్లకు ఇది వర్తించదన్నారు. ప్రభుత్వం జివో ఎంఎస్ నెంబర్ 30 విడుదల చేస్తూ తీసుకున్న ఈ నిర్ణయంతో ఎంతోమంది నిరు పేదలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా సులభంగా క్రమబద్ధీకరణ చేసుకునేందుకు అవకాశం దక్కిందన్నారు. క్రమబద్ధీకరణ పట్టాలను మహిళల పేరిట మాత్రమే జారీ చేస్తామనీ, ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఇళ్ళు నిర్మించు కున్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జెసి పేర్కొన్నారు. క్రమబద్ధీకరణకు లబ్ధిదారులకు పట్టా, కన్వేయన్స్ డీడ్ అందజేసిన రెండేళ్ల తర్వాత యాజమాన్య హక్కులు జారీ చేస్తామని ఆయన వివరించారు. తమ పూర్తి వివరాలను నిర్ధశించిన దృవీకరణ పత్రాలతో మీసేవ ద్వారా అప్ లోడ్ చేయవలసి ఉంటుందన్నారు. 2019 అక్టోబరు 15ను ప్రమాణిక తేదీగా తీసుకుని ఆతేదీ కంటే ముందు ఆక్రమణలలో ఉన్న భూములను నిబంధనలు అనుసరించి క్రమబద్ధీకరిస్తా మన్నారు. 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తామని, రిజిస్ట్రేషన్ ఫీజు సైతం చెల్లించక్కర్లేదని తెలిపారు. దారిద్రరేఖకు దిగువను ఉండి 151 నుండి 300 గజాలలోపు అక్రమణలకు బేసిక్ ధరలో 15 శాతం, రిజిస్ట్రేషన్ ఫీజులో 50 శాతం చెల్లించాలాన్నారు. దారిద్రరేఖకు ఎగువన ఉన్న వారు పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలను, 300 నుండి 450 గజాల పరిధిలో బిపిఎల్ కుటుంబాల వారు వందశాతం బేసిక్ ధర, 50 శాతం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలన్నారు. ఇదే విభాగంలో దారిద్రరేఖకు ఎగువన ఉన్న వారు 200 శాతం బేసిక్ ధర, పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు కట్టవలసి ఉంటుందన్నారు. 450 గజాలకు మించిన అక్రమణలో ఎవరు ఉన్నప్పటికీ బేసిక్ ధరకు ఐదు రెట్లు, వందశాతం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి క్రమబద్ధీకరించుకోవలసి ఉంటుందని తెలిపారు. లే అవుట్ స్థలాలు, కాలువలు, నదీ ప్రవాహ గట్లు, మాస్టర్ ప్లాన్, జోనల్ ప్లాన్‌లో నిర్దేశిత స్థలాలు, జలవనరులకు సంబంధించిన స్థలాల్లో క్రమబద్ధీకరణ చేయబోరన్నారు. లబ్ధిదారులు, కుటుంబసభ్యులు ఐటీ చెల్లింపుదారై ఉండకూడదని, నాలుగు చక్రాలు వాహనం ఉండకూడదని కార్తీక్ స్పష్టం చేసారు. గరిష్ఠంగా గ్రామాల్లో నెలకు రూ. 10,000, పట్టణాల్లో నెలకు రూ.14,000 ఆదాయం ఉన్నవారు దీనికి అర్హులుగా నిర్ణయించగా, నెలకు రూ.300 లోపు విద్యుత్తు ఛార్జీల చెల్లింపు ఉండాలన్నారు. మెట్ట, మాగాణి కింద కలిపి 10 ఎకరాలకు మించకూడదు. ఆర్‌సీసీ రూఫ్/ఆస్‌బెస్టాస్ రూఫ్‌తో ఇటుక గోడలతో నిర్మాణాన్ని పరిగణన లోకి తీసుకుంటామని జెసి వివరించారు. ఆస్తిపన్ను చెల్లింపు, విద్యుత్తు బిల్లు, వాటర్ బిల్లులను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ఇప్పటికే స్వీకరించి, పెండింగులో ఉన్న దరఖాస్తులనూ పరిగణనలోకి తీసుకుంటామని, రాష్ట్రవ్యాప్తంగా తహసీల్దార్ల పర్యవేక్షణలో గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది ఆక్రమణలు జరిగిన ప్రాంతాలు పరిశీ లిస్తారన్నారు. అనంతరం అర్హత కలిగిన లబ్ధిదారుల జాబితాను గ్రామ,వార్డు కార్యాలయాల్లో ప్రదర్శిస్తారని, అభ్యంతరాలు స్వీకరించి తహసీల్దార్లు తుది జాబితాను సబ్‌కలెక్టర్, ఆర్‌డీఓకు పంపిస్తారన్నారు. సబ్ డివిజన్ లెవెల్ అప్రూవల్ కమిటీ ప్రకటించిన అర్హుల జాబితాపై అభ్యంతరాలు ఉంటే జాయింట్ కలెక్టర్‌కు 30 రోజుల్లోగా అప్పీలు చేసుకోవచ్చన్నారు. అర్హుల జాబితా ఖరారైన తర్వాత ఆ వివరాలను తహసీల్దార్లు ఆ ప్రాంత సబ్‌రిజిస్ట్రార్లు,జిల్లా రిజిస్ట్రార్లకుపం పుతారని, చివరి నిమిషం వరకు వేచి చూడకుండా అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కార్తీక్ కోరారు.

2 కోట్లతో బుచ్చి ప్రభుత్వ హాస్పటల్ అభివృద్ధి



బుచ్చి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో పేదలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు అలాగే బుచ్చి పట్టణ అభివృద్ధి కోసం పాటుపడుతున్న ఎమ్మెల్యేకి చైర్‌పర్సన్ సుప్రజా మురళీ ధన్యవాదాలు తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం పట్టణ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి ,హాస్పటల్ డైరక్టర్ దొడ్ల కోదండరామిరెడ్డితో కలిసి పరిశీలించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. హాస్పటల్ సూపరింటెండ్ట్ డాక్టర్ పద్మజాతో కలిసి సమావేశం అయ్యారు. ప్రధానంగా చిన్న పిల్లల విభాగంకు సంబందించి వ్యాధులు, అత్యవసర వైద్యసేవలకు సంబందించిన వసతులు గురించి ఆమె అడిగి తెలుసుకున్నారు. బుచ్చి సిహెచ్‌సికి 2 కోట్లు కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిల్ ఫండ్స్ ద్వారా అత్యాధునిక వైద్య పరికరాలు అందిస్తున్న ఎమ్మెల్యేకి ఆమెకి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. అలాగే సూపరెండెంట్ పద్మజా మాట్లాడుతు డైరక్టర్ దొడ్ల కోదండరామిరెడ్డికి హాస్పటల్‌కి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్నారని వివరించారు. డాక్టర్ వెంకటేశ్వర్లు,సహన, అబ్దుల్ సమద్ తదితరులున్నారు.

32 లోకేషన్స్.. 55 సిసి కెమెరాలు..

ముత్తుకూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త నిఘా నేత్రంతో ముత్తుకూరును ఉంచేందుకు 32 లోకేషన్స్.. 55 సిసి కెమెరాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పి కృష్ణకాంత్ తెలిపారు. మంగళవారం సిసి కెమెరాలతో ఏర్పాటు చేసిన కంట్రల్ రూమ్‌ని జిల్లా ఎస్పి కృష్ణకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సూచనల మేరకు ఇప్పటి వరకు జిల్లాలో 2500 కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 5 వేల కెమెరాలు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని ప్రజలు సహకరించాలన్నారు. సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందిస్తూ నేరాలు అరికట్టడమే నెల్లూరు పోలీసుల ప్రధాన ధ్యేయమన్నారు. ఇటీవల సిసి కెమెరాలను ఉపయోగించి షాపులలో దొంగతనాలు, ఇళ్లలో దొంగతనాలు, మోటార్ సైకిల్ దొంగతనాలు, యాక్సిడెంట్ చేసిన వాహనాలను గుర్తించిన సందర్భాలు ఉన్నాయన్నారు. జిల్లాలో ఎన్నో కేసులు సిసి కెమెరాలు ద్వారా చేధించడం జరిగిందన్నారు. రాత్రి పూట కూడా చీకటిలో పని చేసే ఇన్ఫ్రారెడ్ వ్యవస్థ కలిగి, 30 రోజుల స్టోరేజ్ కెపాసిటీ కలిగిన డివీఆర్‌లతో హై రెజెల్యూషన్ ఉన్న సిసి కెమెరాలను ఖచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. తద్వారా నేరస్తులను వెంటనే కుణ్ణంగా గుర్తించవచ్చు అన్నారు. చిన్నారుల సంరక్షణే కాకుండా, గుర్తు తెలియని వ్యక్తులు పాల్పడే నేరాలు, ప్రావర్టీ నేరాలు, కిడ్నాపులు,హత్యలు,రోడ్డు ప్రమాదాల నేరాలలో నేరస్తులను గుర్తించి వారిపై తగిన సాక్ష్యాధారాలతో అభియోగ పత్రాలు దాఖలు చేయడంలో సిసి కెమెరాలు పాత్ర ఎంతోకీలక మన్నారు. నెల్లూరు సిటీ పరిసర ప్రాంతాలు ఈ మధ్యకాలంలో మరింత అభివృద్ధి చెందుతూ వివిధ రకాల నివాస సమూహాలు ఏర్పడటంతో అందుకు తగ్గట్లుగా పలు రకాల నేరాలు అరిక ట్టేందుకు, శాంతి భద్రతలు పరిరక్షించేందుకు సిసి కెమెరాలు ఎం తగానో ఉపయోగడపడతాయన్నారు. నేరస్తులు, అనుమానిత వ్యక్తుల కదలికలపై పూర్తి నిఘా ఉంచడానికి ఎంతో దోహదపడుతాయన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, నేరాలు చేయాలనే ఆలోచనే మానుకోవాలని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విరివిగా ఉపయోగించుకుని, నేర నియంత్రణలో పోలీసు నిఘా వ్యవస్థను 24/7 జిల్లా అంతటా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. అడిషనల్ ఎస్పి అడ్మిన్ సిహెచ్ సౌజన్య,రూరల్ డిఎస్పి గట్టమనేని శ్రీనివాసరావు, ఎస్‌బి డిఎస్పి శ్రీనివాసరావు, కృష్ణపట్నంపోర్టుసిఐ,ఎస్‌బి 1 సిఐ ముత్తుకూరు, కృష్ణపట్నంపోర్టు,టిపి గూడూరు, ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

చేజర్లలలో ముగిసిన జ్ఞాన జ్యోతి

చేజర్ల ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : చేజర్ల ఉన్నత పాఠశాలలో మండలంలోని అంగన్‌వాడీ టీచర్లకు జరిగిన జ్ఞాన జ్యోతి ఆరు రోజులు శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఈ శిక్షణలో బోధనాభ్యసన సామాగ్రిని తయారు చేయడంతోపాటు అనేక అంశాల గురించి అంగన్‌వాడీ టీచర్స్ శిక్షణ పొందారు. చివరి రోజు శిక్షణ ముగింపులో కార్యక్రమంలో మండల ద్వితీయ విద్యాశాఖ అధికారి డి.సి.మస్తానయ్య మాట్లాడుతు ఈశిక్షణలో నేర్చుకున్న అన్ని అంశాలను సెంటర్లలలో అమలు పరచి పిల్లల్లో మానసిక శారీరక అభివృద్ధి జరిగేలా తోడ్పడాలని సూచించారు. ఈకార్యక్రమంలో స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హైమావతి, తరల్ కో ఆర్డినేటర్ అబిడ్,కె ఆర్‌పి సురేష్‌కుమార్, డిఆర్‌పిలు, ఏ.సుబ్రమణ్యం, వెంకటేశ్వర్లు, సుధాకర్,సూపర్‌వైజర్లు సురేఖ పాల్గొన్నారు.

కావలిలో అదనపు జిల్లా కోర్టును ఏర్పాటుచేయాలి న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలు నిరసన ప్రదర్శన

కావలి, ఫిబ్రవరి25 ప్రభాతవార్త : కావలిలో అదనపు జిల్లా కోర్టు ఏర్పాటుచేయాలని న్యాయవాదుల, న్యాయ వాదుల గుమస్తాల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం కావలిలో నిరసన నినాదాల ప్రదర్శన నిర్వహించారు. కోర్టులను బహిష్కరించి ఈ ప్రదర్శన నిర్వహించారు. కావలి కోర్టు సముదాయంనుంచి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌వరకు ఈ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాటా సురేంద్రరెడ్డి, న్యాయవాదులు ఐ.సాయిప్రసాద్, తదితరులు మాట్లాడారు. కావలి మండలపరిధిలోని అన్ని గ్రామాలప్రజలకు ప్రస్తుతం ఉన్నకోర్టులతో పాటు అదనపు జిల్లా కోర్టు ఎంతో అవసరమన్నారు. కావలిలో అదనపు జిల్లాకోర్టు ఏర్పాటుచేయాలని 20 సంవత్సరాలుగా సుదీర్ఘపోరాటం చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈ రోజుకూడా విధులను బహిష్కరించి నిరసనలు వ్యక్తం చేశామన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం స్పందించి కావలిలో అదనపుజిల్లా కోర్టును ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్, మహిళాన్యాయవాదులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వీరితోపాటు న్యాయవాదుల సంఘం గుమస్తాలు పాల్గొన్నారు.

శకునాలపల్లి, పుల్లాయపల్లి డోర్ టు డోర్ గార్బేజి కలెక్షన్ పరిశీలన

ఉదయగిరి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త : ఉదయగిరి మండల పరిధిలోని శకునాపల్లి గ్రామ పంచాయతీ, పుల్లాయపల్లి గ్రామ పంచాయతీలలో జరిగే డోర్ టు డోర్ గార్బేజి కలెక్షన్ పరిశీలించి చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను సందర్శించిన ఉదయగిరి ఎంపీడీఓ అప్పాజీ, విస్తరణ అధికారి కరిముల్లా తడి చెత్త, పొడి చెత్త సేకరించిన వివరాలు తదితర అంశాలపై ఆయన ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కరిముల్లా సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమం ముగింపు

ఉదయగిరి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉదయగిరిలోని జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం 6వ రోజు ముగిసింది. ఈ సందర్భంగా ఎంఈఓ -2 తోట శ్రీనివాసరావు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో జ్ఞానజ్యోతి కార్యక్రమంను అమలు మొదలు పెట్టాల్సిన బాధ్యత అంగన్‌వాడీ కార్యకర్తలుదేనని అన్నారు. బోధనోపకరణాల ఉపయోగాలు తయారీ వినియోగము తదితర అంశాలపై జ్ఞానజ్యోతిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రిసోర్సు పర్సన్స్ సుబ్బారెడ్డి, ఫణి రాజ్ సారధి ప్రధానోపాధ్యాయులు బాల కేశవులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రంలో విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలి

కొడవలూరు, (విడవలూరు), ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: మండలంలోని కమ్మ పాలెం, రేగడి చెలిక గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమానికి కోవూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డి.సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతులకు సొంత పొలం ఉన్న ప్రతి ఒక్క రైతు సంబంధిత రైతు సేవా కేంద్రంలో విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలని తెలియపరుస్తూ, విశిష్ట సంఖ్య యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. అదేవిధంగా రైతులందరూ కూడా పంట నమోదుకు సంబంధించినటువంటి బయోమెట్రిక్ త్వరితగతిన పూర్తి చేసుకోవాలని పూర్తి అయినటువంటి పంట నమోదు వివరాలను మాత్రమే ధాన్యం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలుకు వీలవుతుందన్నారు. రైతు విశిష్ట సంఖ్యకు ఈ నెల 28 ఆఖరి తేదీ అయినందువలన రైతులందరూ వేగవంతంగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని సిహెచ్. శ్రీలక్ష్మి, వి ఏ ఏ ఓ సుజిత్, డి నవీన్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ముగ్గుంపు

కొడవలూరు (విడవలూరు), ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: ఐసిడిఎస్ కోవూరు ప్రాజెక్ట్ సిడిపిఓ ఆదేశాల మేరకు గత చివరి ఆరవ రోజు అంగన్వాడి కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి శిక్షణ నిర్వహించారు. కొడవలూరు, రాజుపాలెం, యలాయపాలెం సెక్టార్లకు సూపర్వైజర్లు ఎస్.నిర్మల, నాగభూషణమ్మ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాషాభివృద్ధి, శారీరక అభివృద్ధి, మేధాభివృద్ధి, సృజనాత్మక అభివృద్ధి, సామాజిక బావోద్వేగాభివృద్ధిలపై టీఎల్ఎంను ప్రదర్శించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ అంకయ్య, చంద్రశేఖర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మకు వార్షికోత్సవ పూజలు

కలువాయి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : మండలకేంద్రమైన కలువాయిలోని శ్రీకలువాయమ్మ ఆలయానికి వెనుక బాగాన ఉండే పోలేరమ్మ రచ్చ వద్ద కలువాయి టైలర్స్ ఆధ్వర్యంలో మంగళవారం 16 వ వార్షికోత్సవ వేడుక పూజలను వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి పూలు,గాజులతో ప్రత్యేక అలంకరణను నిర్వహించారు. ఆలయానికి సమీపంలో ఉండే భక్తులు అదే విధంగా టైలర్లు గ్రామ దేవత శ్రీ కలువాయమ్మకు సారెను అందజేశారు. అనంతరం అమ్మవారి సన్నిదానం నందు భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు పెద్దఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమాలను లలితా పారాయణ బృందం సభ్యులు వ్యాపారవేత్తలు,గ్రామస్తులు పర్యవేక్షించారు.

ఆధ్యాత్మికత వెల్లివెరిసే పండుగ "మహాశివరాత్రి" ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దగుమాటి

కావలి, ఫిబ్రవరి25 ప్రభాతవార్త : ఆధ్యాత్మికత వెల్లివిరిసే పండుగ "మహాశివరాత్రి" అని కావలి నియోజకవర్గపు ప్రజలకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడారు. కావలి నియోజకవర్గంలోని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రిని జరుపుకోవాలన్నారు. శివపార్వతుల కళ్యాణం లోకకళ్యాణమన్నారు. ఉపవాసాలు, రాత్రిపూట జాగారాలతో ఆ పరమశివుడిని ఆరాధిస్తే అందరికి ఎంతో మంచి జరుగుతుందన్నారు. తెలుగు ప్రజలతో పాటు దేశమంతా జరుపుకునే అతి ముఖ్యమైన పండుగల్లో మహాశివరాత్రి ఒకటిఅని ఎమ్మెల్యే తెలిపారు. హరహరమహాదేవ... శంభోశంకర... అంటూ భక్తులపారవశ్యంతో దేవాలయాలు మారుమ్రోగుతూ ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరుస్తుందన్నారు. శివనామస్మరణహోరులో శివాలయాలు మారుమ్రోగుతాయన్నారు. శివపార్వతుల ఆశీశ్సులతో కావలి నియోజకర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే దగుమాటి కోరారు.

ప్రతి ఫేర్వెల్ పార్టీకి గుర్తుగా ఒక మొక్కను నాటండి

ఉదయగిరి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉదయగిరి మండల విద్యాశాఖాధికారి-2 తోట శ్రీనివాసులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ఉదయగిరి నందు జరుగుతున్న పదో తరగతి విద్యార్థుల ఫేర్వెల్ పార్టీకి ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు అందరూ కలిసి ప్రతి ఫేర్వెల్ పార్టీకి గుర్తుగా ఒక మొక్కను నాటండి అని విద్యార్థులకు తెలియజేశారు. ఫేర్వెల్ పార్టీకి ముఖ్య అతిధిగా మండల విద్యాశాఖాధికారిణి ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇది నేను ఊహించని ఆస్కారం, నన్ను ఆహ్వానించడం మీ సంస్కారం, అందుకే పరిగెత్తుకొచ్చింది మీ కోసం ఈ అధికారం, ఇది నాకు బిడ్డల మీదున్న మమకారం. అందుకే భవిష్యత్తుకు ఇప్పుడే చుట్టండి శ్రీకారం, పదేళ్ల మీ ప్రయాణం అంతిమ దశకు చేరిందని అందరూ విద్యార్థులు పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని పదో తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుని విద్యార్థులను దీవిస్తూ మండల విద్యాశాఖ అధికారి ఒక పద్యం ఆలపించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి.బాలకేశవులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ జబీల్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకే కాకర్లపై విమర్శలు

ఉదయగిరి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉదయగిరిలోని ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్ నందు మన ఫౌండేషన్ అధినేత ఆధ్వర్యంలో మన ఫౌండేషన్ గ్రూపు సభ్యులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉదయగిరిలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌పై అవినీతి ఆరోపణ చేస్తే సహించేది లేదని అన్నారు. ఉదయగిరి అభివృద్ధే ధ్యేయంగా కోట్ల రూపాయల తో పనులు చేస్తుంటే అభివృద్ధిని చూసి ఓర్వలేకనే విమర్శిస్తున్నారని అన్నారు. అలాంటి వ్యక్తి మీద విమ ర్శలు తగవని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజులబాబు, జ్యోతి, అంకయ్య, మట్ల లక్ష్మయ్య, మట్ల రామయ్య, నారాయణరెడ్డి, ప్రసాద్, సురేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల కోసం ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

విడవలూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: మండలం కేంద్రంలో పి ఏ సి ఎస్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ఐ టి డి పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యవోలు సత్యం రెడ్డి, పొన్నలూరు పురంధర్ రెడ్డి, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, చెముకుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రైతు రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి షెడ్యూల్ నమోదు చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా బిపిటి 5204, కే ఎన్ ఎం 16 38, ఆర్‌ఎన్‌ఆర్ 15 0 4 ఏ వన్ రకాలకు పుట్టి ధాన్యంకి ప్రభుత్వం 19 వేల 750 రూపాయలు చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. చౌక చర్ల, దంపూరు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య, సీఈవో దద్దోలు రవి, విఏఏలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో విజయం కోసం క్రమశిక్షణ, కృషి ముఖ్యం - వి.ఎస్.యూ వైస్ ఛాన్సలర్...

వెంకటాచలం,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త: విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వి.ఎస్.యూ) హ్యాండ్ బాల్ పురుషుల జట్టు ఈ నెల 28న పెరియార్ యూనివర్సిటీ సేలంలో జరుగనున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ హ్యాండ్ బాల్ టోర్నమెంట్‌లో పాల్గొనబోతోంది. ఈ సందర్భంగా, విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు జట్టు సభ్యులకు ప్రత్యేకంగా స్పోర్ట్స్ డ్రెస్సులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడల్లో విజయం సాధించాలంటే క్రమశిక్షణ, కఠిన శ్రమ, సమష్టి ప్రదర్శన ఎంతో అవసరం. విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించి విశ్వవిద్యాలయ గౌరవాన్ని మరింత పెంచాలని ఆశిస్తున్నాను" అని అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్టర్ డాక్టర్ కే సునీత స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్ వెంకట్రాయలు, విశ్వవిద్యాలయ పీడీలు డాక్టర్ ఏ ప్రవీణ్ కుమార్, డాక్టర్ ఏ రామయ్య, స్పోర్ట్స్ బోర్డ్ సిబ్బంది ఏ అజయ్ కుమార్, నారాయణ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

ఇంగ్లీషుగ్రామర్ ట్యాలెంట్‌టెస్ట్ విజేతలు నలంద ఒలంపియాడ్ విద్యార్థులు

కావలి, ఫిబ్రవరి25 ప్రభాతవార్త : కావలి పట్టణంలోని గొల్లమూడివారివీధిలో ఉన్న నలంద ఒలంపియాడ్ విద్యార్థులు ఇంగ్లీషుగ్రామర్ ట్యాలెంట్‌టెస్ట్‌లో ప్రత్యేకతలు చాటిచెప్పారని పాఠశాల కరస్పాండెంట్ ఎండి.వశీం తెలిపారు. విజేతలైన విద్యార్థులను మంగళవారం ఆయన అభినందించారు. బివి రత్నమ్మ మెమోరియల్‌వారు నిర్వహించిన ఇంగ్లీషుగ్రామర్ ట్యాలెంట్‌టెస్ట్‌లో తమపాఠశాల విద్యార్థి టి.ప్రణీత్ టాన్‌ఫస్ట్‌లో నిలవడం ఎంతో గర్వకారణమన్నారు. షేక్.జోయ, యు.స్వప్న, యామిని, వివిజె.జ్యోషిత తరువాత స్థానాల్లో విజేతలుగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా విచ్చేసిన డాక్టర్ కర్నాటి రోహిత్ చేతులమీదుగా తమ పాఠశాల విద్యార్థులు షీల్డ్, సర్టిఫికెట్లు అందుకున్నారు. ఇంగ్లీషు గ్రామర్‌పై సరైనపట్టు సాధించడానికి తమపాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. క్రమశిక్షణ, శ్రద్ధ, విలువలతోకూడిన చదువులకు నలంద విద్యాసంస్థలు ప్రత్యేకతను చాటిచెబుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బివి రత్నమ్మ మెమోరియల్ నిర్వాహకులు ఎంవిఎన్ ప్రసాద్, ఒలంపియాడ్ పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మెట్ట ప్రాంతాన్ని సిరుల గిరిగా అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే ధ్యేయం

- బలమైన నాయకత్వం కలిగిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్
- బులుగు మీడియా ప్రచారాన్ని అభివృద్ధితో సమాధానం చెబుతా
- మాజీ జడ్పీ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్

ఉదయగిరి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త : మెట్ట ప్రాంతాన్ని వ్యవసాయం, పారిశ్రామిక, పర్యాటక రంగంగా అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ధ్యేయం అని మాజీ జడ్పీ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయగిరిలో పొన్నుబోయిన చంచల బాబు గెస్ట్ హౌస్ నందు ఉదయగిరి మండల నాయకులతో కలిసి ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రజా సేవకు అంకితమై , తమ సొంత నిదులను వెచ్చించి కోట్లాది రూపాయలతో ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి ఫలాలను అందించిన దాతలు వారు అని కొనియాడారు. ప్రజా సేవకై రాజకీయాలలోనికి వచ్చిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌పై ప్రతిపక్ష నాయకుల ప్రోద్భలంతో బులుగు మడియా ప్రచారం చేయడం దుర్మార్గపు చర్య అని ఆయన తెలిపారు. ప్రతిపక్ష నాయకులు కూడా హుందాగా వ్యవహరించాలి గాని పనిగట్టుకొని అసత్య ప్రచారాలు చేయకూడదని హితవు పలికారు. రైతన్నల అభ్యున్నతి కోసం పొన్నుబోయిన చెంచురామయ్య గండిపాలెం రిజర్వాయర్ నుండి కాలువ పూడిక తీత పనులు చేయించ నాలుగు వేల ఎకరాలకు సాగునీరు అందించిన ఘనత ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ది అని తెలిపారు. అలాగే సోమశిల హై లెవల్ కెనాల్ ద్వారా జలదంకి కొండాపురం మండలాలకు సాగునీరు అందించారన్నారు. సాగునీరు ప్రాజెక్టుల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన తెలిపారు. అభివృద్ధి చెందిన దేశం అమెరికా అని అక్కడ లేనిది మెట్ట ప్రాంతంలో ఏముందని అన్నారు. సిరి సంపదలు భాగభాగ్యాలతో తల తూగుతున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మెట్ట ప్రాంతమైన ఉదయగిరి అభివృద్ధి చేసి ఈ ప్రాంతం సిరిసంపదలతో తల తోగాలన్న సంకల్పంతో ఆయన ముందుకు వెళ్తుంటే ఆయనపై నిరాధారమైన ఆరోపణలు చేసి ఆయన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేందుకు ప్రతిపక్షాలు కుట్ర పన్నుతున్నాయని ఈ కుట్రను తిప్పి కొడతామని ఆయన వెనుక బలమైన నాయకత్వం ఉందని చంచల బాబు తెలియజేశారు. ఇకపై మాట్లాడే ముందుప్రచారం చేసే ముందు ఆలోచించుకొని నిజనిర్ధారణ చేసుకొని మాట్లాడాలని మీడియా ద్వారా ప్రసారం చేయాలని ఇష్టానుసారం చేస్తే ఇకపై సహించేది లేదని కఠినమైన నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. కనుక ఉదయగిరి అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం అవ్వాలని అభివృద్ధి దిశగా ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చంచల బాబు యాదవ్ మండల కన్వీనర్ బయన్న యాదవ్, వెంకటేశ్వర నాయుడు, ఎస్సీ సెల్ నాయకులు రాజా, ముస్లిం మైనార్టీ నాయకులు రియాజ్, అరుణమ్మ, బొజ్జ నరసింహులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఖాదర్ భాషా ను స్ఫూర్తిగా తీసుకోవాలి

కోవూరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : జేఈఈ మెయిన్స్‌98.6 శాతం సాధించిన పాఠశాల పూర్వ విద్యార్థి ఎస్కే ఖాదర్ భాషాను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని రిటైర్డ్ ఎంపీడీవో జయరామయ్య సూచించారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో ఖాదర్ భాషా ను శాలువా మొమెంటు తో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధా రాణి ఘనంగా సత్కరించి సన్మానం చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ పూర్వ విద్యార్థి ఖాదర్ బాషా జేఈఈ మెయిన్స్ లో మంచి పర్సంటేజ్ సాధించి తమ పాఠశాల పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింప చేశారన్నారు నేటి విద్యార్థులు ఖాదర్ భాషాను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు ఇంకా ఈ కార్యక్రమంలో ఎంఈఓ వై. చెంచు లక్ష్మమ్మ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సుమలతలు పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా సరస్వతీ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

ప్రభాతవార్త ప్రభావం

విడవలూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త : మండలంలోని వావిళ్ళ గ్రామ పంచాయతీ ఉప్పలపాడు కాలనీలో దళితులకు ఇళ్ల స్థలాలు గత ప్రభుత్వం మంజూరు చేసిన పట్టించకపోగా (పట్టా స్థలాలకు దారి చూపించండి సార్) కథనంఖి ప్రభాతవార్తలో మంగళవారం ప్రచురిం చడం జరిగింది. స్పందించిన హౌసింగ్ అధికా రులు ఇళ్ల స్థలాలను పరిశీలన చేసి పూర్తి నివేదిక తాసిల్దార్‌కు తెలియపరచడం జరుగుతు ందన్నారు. దళిత కాలనీవాసులు ప్రభాతవార్తను అభి నందించారు.

కల్ప వృక్షంపైన మలయప్పస్వామి అలంకారంలో శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారు

బుచ్చి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ ఏరియా లోని రామకృష్ణ నగర్‌లో వెలసినటువంటి శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి సన్నిధిలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారు కల్పవృక్షంపైన మలయ ప్ప స్వామి అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు.భూదేవి,శ్రీదేవి సమేతుడైన శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారు మలయ ప్పస్వామిగా దర్శన మివ్వగా ప్రజలు గ్రామోత్సవంలో స్వామి వారిని దర్శిం చుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

విద్యార్థులు శాస్త్రీయ ధృక్పథాన్ని పెంపొందించుకోవాలి

కావలిరూరల్, ఫిబ్రవరి25 ప్రభాతవార్త విద్యార్థులు విద్యతోపాటు శాస్త్రీయధృక్పథాన్నికూడా పెంపొందిం చుకోవాలని కావలి పట్టణ 4వ వార్డు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వి.సుబ్బారావు తెలియచేశారు. కావలి పట్టణ జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రెడ్‌క్రాస్ భవనంనందు తోటవెంకటేశ్వర్లు అధ్యక్షతన విద్యార్థులకు నృత్యపోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో 25 ఉన్నతపాఠశాలల నుండి 120 మంది విద్యార్థులు గ్రూప్, సోలో నృత్యపోటీలలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వి.సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కళాత్మక నృత్యాలద్వారా విద్యార్థుల్లో పర్యావరణ, పరిరక్షణ, కాలుష్యనియంత్రణ, శాస్త్రీయ ధృక్పథాన్ని పెంపొందించడానికి ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడుతాయని తెలియచేశారు. ఈ నృత్యపోటీలకు న్యాయనిర్ణేతలుగా సి.శారద, శ్రీకర్ల వెంకయ్య, చంద్రశేఖర్, ఉమాశర్మలు వ్యవహరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక పట్టణ ప్రధానకార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్, కోశాధికారి పి.సుబ్బరామశర్మ, మండవ వెంకటరమణయ్య, మొగిలిశెట్టి జమున పాల్గొన్నారు.

27న విభిన్న ప్రతిభావంతులకు పరీక్షలు

కావలిరూరల్, ఫిబ్రవరి25 ప్రభాతవార్త కావలి మండలపరిషత్ కార్యాలయ ఆవరణంనందు 27వ తేది గురువారం మండలంలోని విభిన్నప్రతి భా వంతులకు దివ్యాంగులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి వారికి పరికరాలు అందచేసే నిమిత్తం జాబితాను సిద్ధంచేయుటకు క్యాంపును నిర్వహించడం జరుగుతుందని కావలి మండలపరిషత్ కార్యాలయ అభివృద్ధి అధికారిణి సిహెచ్.శ్రీదేవి మంగళవారం తెలియచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నెల్లూరునుండి అసిస్టెంట్ డిజేబుల్ అధికారి వారి సిబ్బంది ఈ కార్యక్రమానికి హాజరుఅవుతారని తెలియచేశారు. మండలపరిధిలోని అన్ని పంచాయితీలలోని విభిన్న ప్రతిభావంతులైన అందరూ హాజరై పరీక్షలు చేయించుకోవాల్సిందిగా కోరడమైందని తెలియచేశారు. ఈ అవకాశాన్ని అందరూ దివ్యాంగులు సద్వినియోగపరుచుకోవాలని కోరడమైనది.

నాగులవరం లో శివరాత్రి ఉత్సవాలు

బిట్రగుంట ఫిబ్రవరి 25ప్రభాతవార్త: బోగోలు మండలం నాగుల వరం గ్రామం లో ఉన్న గంగా పార్వతి సమేత శివాలయంలో ఉత్సవాల సందర్భంగా మంగళవారం తొలి రోజు పుణ్యవచనం నవగ్రహ ఆరాధన పూర్ణాహుతి హోమం ఉభయకర్తలుగా కండ్ల గుంట.మదు బాబు నాయుడు, సౌజ రుద్రాభిషేకం ఉత్సవ మూర్తుల అభిషేకం ఉభయ కర్తలుగాపరసాక్రాంతి కుమార్ ,మాధవి స్వామి అమ్మ వార్ల పూజా కార్యక్రమాలు లలో పాల్గొని భక్తలుకు ప్రసాద వితరణ చేసినారు. న్లి సర్పంచ్‌లు పద్మనాభం, కృష్ణయ్య ,రమేష్ రెడ్డి సర్పంచ్ రామారావు నీటిసంఘం అధ్యక్షులు కంచర్ల.రమణయ్య చెరువు అధ్యక్షుడు వేణు గ్రామ ప్రజలు శివ స్వాములు శ్రీహరి నాయుడు, గ్రామ యువత ,మహిళలు పాల్గొన్నారు.

ముగిసిన జ్ఞానజ్యోతి శిక్షణ

జలదంకి,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:అంగన్‌వాడీ వర్కర్లకు 120 రోజుల సర్టిఫికేట్ కోర్సుజ్ఞానజ్యోతి మంగళవారంతో ముగిసింది.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో గత ఆరు రోజులుగ ఈశిక్షణ జరుగుతుంది.డిఆర్‌పిలు రఘు వర్దన్ ,రాధయ్య,సాయిశ్రీనివాస్‌లతోపాటు అంగన్‌వాడి సూపర్‌వైజర్ హైమావతిలు పంచకోశ విదా నంలో వర్కర్లకు విపులంగ వివరించి చెప్పడంతో పాటు ప్రయోగాత్మకంగఎలా అన్న అం శాలను కూలంకుషంగ తెలియజేశారు.ఆటలు,పాటలు డ్రాయింగ్ వంటివికూడ శిక్షణలో వివరించారు. చిన్నారులు మానసిక,శారీరకాభివృద్ధికి సంబందించిన కృత్యాలు అసిస్‌మెంట్‌గుణాత్మకవిద్యలను అందించారు.చివరిరోజు విజమూరు సిడిపిఒ పద్మజా కుమారి,ఎంఇఒలు శ్రీధర్,నాగేశ్వరరావులు ఈకార్యక్రమాన్ని పరిశీలించారు.కసరత్తు పూర్తయింది.ఇకమీరు పిల్లలకు సరైనరీతిలో బోదించడమే కాకుండ ఫలితాలను రాబట్టవలసివుందని సూసించారు.మొత్తం మండలంలో 67 అంగన్‌వాడి సెంటర్‌లు వుండగ 61మంది కార్యకర్తలు పాల్గొన్నారని సూపర్‌వూజర్ హైమావతి తెలియజేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,కోర్సుడైరెక్టర్లైన మాల్యాద్రి ఈశిక్షణను పర్యవేక్షించారు.

ఆటోఢీకొని స్కూటరిస్టుకు తీవ్రగాయాలు

జలదంకి,ఫిబ్రవరి25,ప్రభాతవార్త:జలదంకి మండలం జమ్ములపాళెం సమీపంలో కెయు రోడ్‌పై మంగళవారం జరిగిన రోడ్ ప్రమాదంలో స్కూటరిస్ట్‌కు తీవ్రగాయా లైనాయి. ఎస్ఐ లతీపున్నీష తెలిపినవివరాల మేరకు కలిగిరి మండలం నాగిరెడ్డిపాళెంకు చెందిన రాజశేఖర్‌రెడ్డి కావలినుంచి కలిగిరి వైపు వెళుతున్నాడు.అదే సమయంలో జలదం కినుంచి ఆటో కావలికి వెళుతుంది.అయితే జమ్ములపాళెంసమీపంలోకి వచ్చేసరికి ఆటో స్కూటర్‌ను ఢీకొంది.దీంతో రాజశేఖర్‌రెడ్డికి తీవ్రగాయా లైనాయి.విషయం తెలుసుకున్న ఎస్ఐ లతీపున్నీష హుటాహుటిన తన సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్ళిపరిశీలించింది.క్షతగాత్రుడను చికిత్సకై కావలికి తరలించారు.కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలియజేశారు.

జిల్లా వైసీపీ అధ్యక్షులు కాకానిని కలిసిన కొండ్రెడ్డి

నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డిని నెల్లూరు విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు బుధవారం విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి మాజీ మంత్రి కాకానిని నెల్లూరు నగరంలోని డైకాస్ రోడ్డులోని ఆయన నివాసంలో కలిసి పలు అంశాల పైన చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఎస్ఎమ్ఈ మాజీ డైరెక్టర్ పాశం శ్రీనివాస్ ఉన్నారు.

ముగిసిన జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమం

ఆత్మకూరు,ఫిబ్రవరి25,ప్రభాతవార్త: ఆత్మకూరు మండలంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆరు రోజు లుగా ఇస్తున్న జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమం మంగళవారం తో ముగిసింది. ఈకార్యక్రమానికి ఎంఇఒ జ్యోతి, సిడిపిఒ సునీలతలు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జ్ఞానజ్యోతి శిక్షణను పూర్తి చేసుకొని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల్లో శారీరక, సామాజిక,మేధాభివృద్ధి, మేధోభి వృద్ధి,భాషాభివృద్ధి, కళాత్మకాభివృద్ధులతో సామా రా థ్యలను పెంపొందించాలన్నారు. అమలు చేసి వారి స్థాయిని పెంచాలన్నారు. ఇవి పాఠ్య ప్రణాళిక అభివృద్ధికి దిశ నిర్దేశం చేస్తాయని , వాటిని అమలు చేయడం ద్వారా పిల్లల్లో నైపుణ్యాలు సాధించాడో లేదో తెలుసుకోవాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు తయారు చేసిన మెటీ రియల్‌ను పరిశీలించారు. అనంతరం శిక్షణ పూర్తి సర్టిఫికేట్లను ఎంఇఒ జ్యోతి అంగన్‌వాడీ కార్యకర్తలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంఇ ఒ-2 చలపతిరావ్, కెఆర్‌పి సురేష్,డిఆర్‌పిలు సునీల్‌కుమార్, శ్రీని వాసరావ్, సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు ,ఖాజారసూల్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు రత్నమ్మ, నారాయణమ్మ, నాగేశ్వరి, పాఠశాల ప్రధా నోపాధ్యాయులు కోటేశ్వరమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

దగదర్తి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త దగదర్తి మండల ప్రజలకు సైబర్ నేరాల భారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని ఆన్‌లైన్ మాధ్యమాలు వినియో గించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై జంపని కుమార్ తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులతో వివరాలు చెప్పవద్దని, సైబర్ మోసాలకు గురైనట్లయితే వెంటనే 1930, 112 హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించాలని కోరారు. అంతే కా కుండా దగదర్తి మండలంలో ఎక్కడైనా

ఉర్దూ పాఠశాలలకు మంచి భవిష్యత్తు ఉంది

కోవూరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ నేతాజీనగర్‌లో ఉన్న మండల పరిషత్ ఉర్దూ పాఠశాలను మంగళవారం ఉర్దూ పాఠశాలల ఉపతనిఖీ అధికారి షేక్. ఖాజా మొహిద్దీన్ ఆకస్మికంగా పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల రికార్డులను, విద్యార్థుల సామర్థ్యాలను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎఫ్ఏ-4 పరీక్షలకు సంబంధించి సిల్‌బస్‌లు సకాలంలో పూర్తి చేసి పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని సూచించారు. ఉర్దూ పాఠశాలలకు మంచి భవిష్యత్తు ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకుని ఉర్దూ పాఠశాలల అభివృద్ధికి సమిష్టి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ పాఠశాలలో హాజరైన విద్యార్థులందరూ మధ్యాహ్న భోజనం చేయడం పట్ల ప్రధానోపాధ్యాయురాలు షేక్. జాబిన్‌ను అభినందించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రభుత్వ పాఠశాలలను యథావిధిగా కొనసాగించాలి

కోవూరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : ప్రాథమిక విద్యను కూటమి ప్రభుత్వం రెండు ముక్కలుగా విభజించి ప్రాథమిక దశలోనే విద్యార్థులను విద్యకు దూరం చేసే పద్ధతి లోకి నెట్టి వేస్తుందని ఆవాజ్ జిల్లా నాయకులు ఎస్‌కే చాన్‌బాషా తెలిపారు. కోవూరులోని తహసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేశారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదర్శ పాఠశాల పేరుతోటి బేసిక్ పాఠశాలలను ఇబ్బందులుకు గురి చేసేలా ఈ ప్రభుత్వం ఉందన్నారు. ఈ కారణంగా మాతృభాషలైన తెలుగు , ఉర్దూ భాషలు కనుమరుగయ్యే పరిస్థితి ఉందన్నారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులు ఉండేలా చూడాలని పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచి విద్యారంగం బలోపేతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ నాసర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు ఎస్‌కే ఛాన్‌బాషా, బుజ్జయ్య, అఫ్రోజ్, ఎస్‌కే బాబు, శేషయ్య, ఫాతిమా, సర్దార్ అహ్మద్, విజయ్‌కుమార్, తదితరులు ఉన్నారు.

పార్టీ కార్యక్రమాల్లో మరింత చురుగ్గా పాల్గొనాలి

కోవూరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : కోవూరు నియోజకవర్గ ప్రచార విభాగం అధ్యక్షులుగా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులుగా నియమితులైన టి. వెంకటరమణారెడ్డి, బి. రూప్‌కుమార్‌రెడ్డిలు మంగళవారం కోవూరు జెడ్పీటీసీ సభ్యురాలు కె. శ్రీలతను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో అభినందించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మీరిరువురు మరింత ఉన్నత పదవులు పొందాలని , పార్టీ కార్యక్రమాల్లో మరింత చురుగ్గా పాల్గొనాలని ఈ సందర్భంగా ఆమె వారిరువురికి సూచించారు. వీరిని ఎంపిక చేసిన పార్టీ అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

ఉద్యోగ దాతలుగా విద్యార్థులు మారాలి

కోవూరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : ఇంజనీరింగ్ విద్యార్థులు కేవలం ఉద్యోగ అన్వేషకులుగా కాకుండా ఉద్యోగ దాతలుగా మార్చే దిశగా వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్న గీతాంజలి యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నామని శ్రీ కృష్ణ దేవరాయ యూనివర్శిటీ సీఈవో డాక్టర్ సి. చంద్రమౌళి పేర్కొన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ఐటీసీ ఆధ్వర్యంలో నిపుణుల ప్రసంగం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సొంత పరిశ్రమలను స్థాపించడానికి కావాల్సిన మెళుకువలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా మార్కెటింగ్‌కు అవసరమైన ముఖ్యాంశాలపై విద్యార్థులు మరింత అవగాహన చేసుకుని పారిశ్రామిక వేత్తలుగా తయారు కావాలన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు స్టార్ అప్ కల్చర్‌ను పెంపొందించేందుకు ఒక ఉత్తమ పారిశ్రామిక పర్యావరణాన్ని అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె. శ్రవణ్‌కుమార్ రెడ్డి, డీన్ ఆఫ్ ఐఐసీసీ డాక్టర్ పి. చక్రపాణి, విభాగాధిపతులు, విద్యార్థులు ఉన్నారు.

పొలం వివాదం గుర్తు తెలియని వ్యక్తుల అమానుష దాడి పలువురుకి గాయాలు

బుచ్చి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త బుచ్చి రెడ్డిపాళెం మండలంలోని చెల్లాయపాళెం గ్రామంలో పొలం వివాదంలతో గుర్తు తెలియని వ్యక్తులుదాడి చేసిన సంఘటనలో పలువురుకి గాయాలు అయ్యాయి.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లారు. బాధితుడు తమ్మిరెడ్డి మల్లికార్జున మాట్లాడుతు పొలం విషయంలో తన తమ్ముడి బార్యకి పొలంవిషయంలో సందేహం ఉండడంతో తహసిల్దారుకి ఫిర్యాదు చేసిందని అన్నారు. రెవిన్యూ అధికారులు పొలాన్ని సర్వేచేసి ఇరువురుకి 94 సెంట్లు కేటాయించారని చెప్పారు. అయినప్పటికి తన తుమ్ముడి బార్యకి సందేహం తగ్గక తమపైన దాడి చేయించిందని ఆయన పేర్కున్నారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని అన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మల్లికార్జున తెలిపారు. విచక్షణా రహితంగా దాడి చేసి గాయపరిచారని మల్లికార్జున ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రాథమిక విద్యను కాపాడుకుందాం

ఉదయగిరి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త ఉదయగిరి మండల పరిధిలోని స్కూళ్ళను యథావిధిగా కొనసాగించాలని ఉదయగిరి తహశీల్దార్ సుభద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబరు 117 ను వెంటనే రద్దు చేయాలని, అలాగే ప్రాథమిక స్కూళ్లను కాపాడాలని, ఆవాజ్ మండల కార్యదర్శి నాయబ్ రసూల్ డిమాండ్ చేశారు. అదే విధంగా ఉర్దూ స్కూళ్ళను కాపాడాలని, ఉర్దూ స్కూల్లో టీచర్లను నియమించి ఉర్దూ బోధనలను విద్యార్థులకు సక్రమంగా నిర్వహించాలని, స్కూళ్లలో సౌకర్యాలను మెరుగుపరచాలని కోరారు. సీఐటీయు మండల కార్యదర్శి గడ్డం నాగేశ్వరరావు మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబరు 117 తీసుకువచ్చి రాష్ట్రంలోనే 12,247 పాఠశాలలను ఏకోపాధ్య పాఠశాలలుగా మార్చింది. దీని వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పేద విద్యార్థులు చదువుకు దూరమయ్యారు. ప్రస్తుత ఈ ప్రభుత్వం అదే మాదిరి విద్యా విధానాన్ని తీసుకువస్తుందని అన్నారు. నాలుగు విధాల విద్యా విధానం తీసుకువస్తున్నట్లు ప్రకటిస్తున్నారు. దీని వలన కొన్ని ప్రాథమిక పాఠశాలలో బేసిక్ పాఠశాలలుగా, కొన్ని పాఠశాలలో ఆదర్శ పాఠశాలలుగా మార్తాయని చెబుతున్నారు. ఆదర్శ పాఠశాలల సంగతి ఎట్లా ఉన్నా బేసిక్ పాఠశాలలు మూతపడే ప్రమాదం ఉంది. ప్రభుత్వంఆదర్శ పాఠశాలలుగా మారిన పాఠశాలల విద్యార్థులకు ఎటువంటి నష్టం లేదని, కానీ ప్రాథమిక పాఠశాలలో యధావిదంగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని పాఠశాలలకు, ఉపాధ్యాయులు నియమించి విద్యార్థులకు విద్యను అందించేందుకు ఏర్పాటు చేయాలి. ఆదర్శ పాఠశాలలో, బేసిక్ పాఠశాలల వలన మాతృభాషకి విద్యార్థులు దూరం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ విద్యా విధానం వలన భాషా ఉపాధ్యాయులు ఉద్యోగాలు కోల్పోతారని ఆయన తెలిపారు. కావున ప్రభుత్వం వెంటనే ఈ ప్రతిపాదన విరమించి పాత విధానాన్ని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రజా సంఘాలను, రాజకీయ పార్టీలను కలుపుకొని స్కూళ్ళు కాపాడేందుకు పోరాటాలకు పోతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ సభ్యులు ఖాజావలి, విక్రమ్, ఆలం భాష, మండల కార్యదర్శి మహమ్మద్ రఫీ, నాయబ్ రసూల్, సీఐటీయు నాయకులు గడ్డం నాగేశ్వరరావు, సీఐటీయు కార్యకర్తలు అవాజ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలు మరింత బలోపేతం కావాలి

కోవూరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :విద్యార్థులకు పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలు మరింత ఆదర్శవంతంగా మారాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేఆర్‌పీ ఓపీ నరసయ్య అన్నారు. కోవూరులోని జేబీఆర్‌లో జరుగుతున్న జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమంలో భాగంగా పాఠశాల సంసిద్ధత మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటపాటల ద్వారా చిన్నారుల్లో విద్యను అందిస్తే వారిలో ఉత్సాహం మరింత పెరుగుతుందన్నారు. ముఖ్యంగా ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను తిరిగి కేంద్రాల్లో అమలు చేసేలా ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల సంసిద్ధత మేళా కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి రహీమ్ పరిశీలన చేపట్టి అంగన్‌వాడీ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధా నోపాధ్యాయులు శ్రీహరి, రిసోర్స్ పర్సన్‌లు బి. శ్రీనివాసులు, ఎం. మహేంద్ర, సూపర్‌వైజర్లు రాధిక, ప్రసూన, తదితరులు ఉన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై మరింత అవగాహన అవసరం

కోవూరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో వీవోఏలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ఎల్‌సీ కోఆర్డినేటర్ వి. రవిశంకర్ మాట్లాడుతూ ఈ నెల 24వ తేదినుంచి 28వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలను నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా పొదుపు మహిళలు బ్యాంకుల్లో ఖాతా ఏర్పాటు చేసుకోవడం, దీంతో పాటు నగదు ఏ విధంగా డ్రా చేసుకోవాలి .. బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలి.. తీసుకున్న నిధులను ఒక ప్రణాళికాబద్ధంగా అమలు చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి పొదుపు మహిళపై ఉందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు రవిశంకర్ నగదు బహుమతులను అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్ కుమార్, సీసీలు రాజశేఖర్, రాము, పలు సూచనలు చేశారు.

వైభవంగా పల్లకి సేవ

కోవూరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మాఘమాస మంగళవారం పర్వదినం సందర్భంగా ప్రాతఃకాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారిని నాగవల్లి పత్రాలతో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పోతిరెడ్డిపాలెం గ్రామ వీఆర్‌వో నాగేశ్వరరావు దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, ఫణీంద్రస్వామి, భక్తులు ఉన్నారు.

సైబర్ నేరాలు, చట్టాలపై అవగాహన

సైదాపురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త మండల పరిధిలోని గులించర్ల ఎస్సీ కాలనీలో సైదాపురం ఎస్సై కాంతికుమార్ మంగళవారం సాయంత్రం గ్రామస్తులతో సమావేశమై సమాజంలో జరుగుతున్న సైబర్‌నేరాలు, పలుచట్టాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో జరుగుతున్న మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. సైబర్‌నేరాలు,రోడ్డు యాక్సిడెంట్లు, బాల్య వివాహాలు, ఫోక్సో యాక్ట్ వివిధ చట్టాలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దాడిశెట్టిపల్లి గ్రామంలో శానిటేషన్

సైదాపురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త సైదాపురం పంచాయతీ పరిధిలోని దాడిశెట్టి పల్లి గ్రామంలో ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమంలో భాగంగా సైదాపురం ఉపసర్పంచ్ బొలిగర్ల శివకుమార్ యాదవ్, వార్డు మెంబరు కప్పల అమల ఆధ్వర్యంలో ఆ గ్రామంలో ఉన్న సైడు కాలువులు, పలు వీధుల్లో మంగళవారం బ్లీచింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ పథకాలపై రైతులకు అవగాహన

సైదాపురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త మండల పరిధిలోని లింగసముద్రం, పాలూరు గ్రామంలో ఉన్న రైతు సేవా కేంద్రం పరిధిలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి హైమావతి పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న అభివృద్ధి పథకాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా రైతు రిజిస్ట్రేషన్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల వ్యవసాయ శాఖ రైతులకు అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు.ముఖ్యంగా రైతులు కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర పొందాలంటే తప్పనిసరిగా ఈ క్రాప్, ఈ పంట చేసుకోవాలని ఆమె రైతులకుసూచించారు. వ్యవసాయ సహాయకులు శ్యామ్, కుమారి, రైతులు పాల్గొన్నారు.

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ అభివృద్ధికి యూనియన్ బ్యాంక్ మద్దతు...

వెంకటాచలం,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త: విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు గారిని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ శ్రీ ఏ. రాజశేఖరం గారు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ అభివృద్ధికి బ్యాంక్ తరఫున సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు శ్రీ రాజశేఖరం గారు ప్రకటించారు. ప్రత్యేకంగా, త్వరలో విశ్వవిద్యాలయానికి ఎలక్ట్రిక్ కార్లు అందించనున్నట్లు తెలిపారు.అలాగే, విద్యార్థుల కోసం బ్యాంకింగ్ సేవలు, విద్యా రుణాలు, ఇతర ఆర్థిక సహాయాలపై విస్తృతంగా చర్చించబడింది.విశ్వవిద్యాలయం అభివృద్ధికి ఇదొక మంచి అవకాశమని ఆచార్య అల్లం శ్రీనివాసరావు గారు అభిప్రాయపడ్డారు. విద్యార

అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన సిడిపిఒ

సంగం ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌ను ఆత్మకూరు సిడిపిఒ సునీలత పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సెంటర్‌లోపిల్లలు ఎంత మంది ఉన్నారన్న విషయాన్ని పరిశీలించారు. అలాగే అంగన్ వాడీ కార్యకర్తలకు పలు సూచనలు ఇచ్చారు. ప్రభుత్వం అందించే పోషకాహారాలు విదిగా ఇవ్వాలని ఆమె సూచించారు .గ్రామంలో తల్లులు,గర్భవతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గర్భవతులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తుండాలని సూచించారు.రక్తహీనత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా ఎక్సైజ్, ప్రొహిబిషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ప్రసాద్ రెడ్డి

నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: నెల్లూరు జిల్లా ఎక్సైజ్, ప్రొహిబిషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఇందుకూరుపేట ఎక్సైజ్ సీఐ జివి ప్రసాద్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక నెల్లూరు క్లబ్‌లో అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఉపాధ్యక్షుడిగా ఎం బాలకృష్ణ, అసోసియేటెడ్ ప్రెసిడెంట్‌గా డి. శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా ఎస్. ప్రభాకరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సుంకర శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరీగా ఎస్ గంగాధర్, కోశాధికారిగా షేక్ మహబూబ్ బాషా, కార్యవర్గ సభ్యులుగా పి ప్రసన్నలక్ష్మి, లక్ష్మణ స్వామి, షేక్ అబ్దుల్ జలీల్ అహ్మద్, సయ్యద్ కాలేషా వలి, ఏ.శేషమ్మ, ఒ. ప్రతాప్ కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆర్‌డిఒను కలిసిన శేషం సుదర్శన్

ఆత్మకూరు,ఫిబ్రవరి25,ప్రభాతవార్త: ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్‌డిఒ అధికారి బి.పావనిని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు శేషం సుదర్శన్ కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈమేరకు శేషం సుదర్శన్ మాటాల్డుతూ ఆత్మకూరు డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో ఉన్న బడుగు, బలహీనవర్గాలకు చెందిన వారి భూములకు సంబంధించి అవకతవకలపై ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పురోగతిని సాధించాలన్నారు. డివిజన్ స్థాయిలో ఉన్న విజిలెన్స్ మానిటరింగ్ కమిటీకి సంబంధించినత్రైమాసిక సమీక్షలు జరపడం లేదనివాటికి సంబంధించి అధికారులకు తగు ఆదేశాలిచ్చి పురోగతిన సాధించాలని కోరారు. ప్రతినెలా జరిగే పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమాలకు సంబంధిత అధికారులు అందరూ హాజరుకావడం లేదని వారిపై శాఖాపరమైన చర్యలుతీసుకోవాలని ,మీటింగ్స్‌కి సంబంధించిన మినిట్స్ రికార్డు చేయాలని ఆ సమావేశాల్లో వచ్చిన సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అండ్‌మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు, విద్యార్థి సంఘ రాష్ట్ర నాయకులు కూరపాటి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి

కోవూరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మినీ జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సమావేశానికి ఈవోపీఆర్డీ శ్రీనివాసులు హాజరై వీపీఆర్ ఫౌండేషన్ కల్పిస్తున్న ఇటువంటి మంచి అవకాశాలను నిరుద్యోగ యువత పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇటువంటి జాబ్‌మేళాకు వచ్చే సమయంలో తప్పనిసరిగా వారి దగ్గర ఉన్న దృవీకరణ పత్రాలతో హాజరు కావాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. మొత్తం ఈ జాబ్‌మేళాకు 60 మంది హాజరు కాగా.. అందులో 11 మంది వివిధ కంపెనీలకు సంబంధించిన ఉద్యోగాలకు ఎంపికయ్యారని వీపీఆర్ ఫౌండేషన్ ప్రతినిధి తాహిర్ ఈ సందర్భంగా తెలిపారు.

వైసీపీ పాలనలో నరకానికి నకలుగా ఉన్న సంక్షేమ వసతి గృహాలు

కోవూరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : గత వైసీపీ ప్రభుత్వంలో కళావిహీనంగా ఉన్న సంక్షేమ వసతిగృహాలు నేడు టీడీపీ పాలనలో సర్వాంగ సుందరంగా ముస్తాబు అవుతున్నాయని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి తెలిపారు. కోవూరులోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద పిల్లలు విద్యనభ్యసించే సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదన్నారు. కనీసం మరమ్మతులు కూడా చేపట్టిన దాఖలాలు లేవని, బాలికల వసతి గృహాల్లో మరుగుదొడ్లకు తలుపులు కూడా సక్రమంగా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమ వసతి గృహాల దుస్థితి చూసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చలించిపోయి వీటి మరమ్మతులు, కనీస సౌకర్యాల కల్పన కోసం 143 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఉపకార వేతనాల కొరకు అప్పటి ప్రభుత్వం 788 కోట్లు బకాయిలు పెడితే వాటిని ఈ ప్రభుత్వం విడుదల చేసి పేద విద్యార్థులను ఆదుకుందన్నారు. గత ప్రభుత్వం విద్యారంగాన్ని రాజకీయ ప్రయోగశాలగా మారిస్తే టీడీపీ ప్రభుత్వం అధికారంలోని రాగానే విద్యామంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్ విద్యావ్యవస్థను గాడిలో పెట్టేందుకు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నా విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయంబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు కూడా ఈ ప్రభుత్వం చెల్లించిందన్నారు.

రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించేందుకే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

పొదలకూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త : జిల్లాలో రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించేందుకు 300 చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ అన్నారు. మంగళవారం ఆయన పొదలకూరులో బిట్ 3 సచివాలయ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రంగా ఏర్పాటు చేసిన రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని నిబంధనలు అనుసరించి తీసుకొస్తే మంచి గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. ఈ ఏడాది రైతులు పండించిన 11.00 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు మిల్లలర్లతో మాట్లాడి సిద్ధం చేశామన్నారు. పొదలకూరు మండలంలో పొదలకూరు, సూరాయపాళెం, నేదురుపల్లి, తాటిపర్తి, దేగపూడి గ్రామాల్లో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలో ఇప్పుడిప్పుడే వరికోతలు ప్రారంభమయ్యాయని స్థానిక వ్యవసాయాధికారులు జేసీ దృష్టికి తీసుకెళ్లారు. వారికి అవసరమైన 7000 గోనే సంచులు ఇప్పటికే సొసైటీకీ చేరాయని వాటిని రైతులకు అందజేయాలని. ఆదేశించారు. మండలంలో రైతులు పండించిన ధాన్యాన్ని ఎక్కడా దళారులు పాలు కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఉపాధిహామీ పథకంలో రైతులు ధాన్యం ఆరబెట్టుకొనేందుకు ప్లాటుఫారాలు నిర్మించాలని జిల్లా టీడీపీ అధ్యక్షులు మస్తాన్ బాబు జేసీని కోరారు. జేసీ వెంట జిల్లా కోఆపరేటివ్ అధికారి గురప్ప, వ్యవసాయశాఖ ఏడీఏ శివనాయక్, ఏవో. వాసు, ఇన్చార్జి తహసీల్దారు సురేఖా, సొసైటీ సీఈవో రాధారెడ్డి, తదితరులు ఉన్నారు.

మొండి బకాయిదారుల తాగునీటి కనెక్షన్లు తొలగించండి

డిప్యూటీ కమిషనర్ చెన్నుడు

నెల్లూరుకార్పొరేషన్,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త: నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తి పన్ను మొండి బకాయి దారుల గృహాలకు సంబంధించి తాగునీటి కులాయి కనెక్షన్లను తొలగించి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించాలని డిప్యూటీ కమిషనర్ చెన్నుడు రెవెన్యూ విభాగం సిబ్బందిని ఆదేశించారు. కార్పొరేషన్ రెవెన్యూ విభాగం అధికారులు, సచివాలయ అడ్మిన్ కార్యదర్శులతో కమాండ్ కంట్రోల్ విభాగంలో మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ పన్నుల వసూళ్లకై వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులను సమన్వయం చేసుకొని తాగునీటి కొళాయిల కనెక్షన్ తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సచివాలయాల పరిధిలో ప్రతి ఒక్క అడ్మిన్ కార్యదర్శి దైనందిన నిర్దేశించిన టార్గెట్లను పన్ను వసూళ్లకు సంబంధించిన వివరాలను సంబంధిత ఆర్.ఐ.కి ప్రతిరోజు నివేదించాలని సూచించారు. పన్నుల వసూళ్లకు ప్రతిరోజు ఉదయం నుంచి క్షేత్ర స్థాయిలో పర్యటించాలని సూచించారు. పన్ను బకాయిలు ఉన్న ప్రతి ఒక్క ఆస్తి యజమానికి తుది నోటీసులు జారీ చేసి బకాయిలు రాబట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానికంగా అందుబాటులో లేని భవన యజమానుల ను ఫోన్ ద్వారా సంప్రదించి ఆన్లైన్ పే మెంట్ చేయించేలా తగిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరం మార్చి నెల 31వ తేదీ నాటికి నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం తప్పని సరిగా ప్రతి ఒక్కరు వసూలు చేయాలని నిర్దేశించారు. మొండి బకాయిదారులను గుర్తించి మున్సిపల్ చట్ట ప్రకారం వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ రెవెన్యూ అధికారి ఇనాయతుల్లా, సూపరింటెండెంట్ శ్రీనివాసులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహాశివరాత్రి సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు

నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివాలయాల దర్శనానికి అధిక సంఖ్యలో విచ్చేసే భక్తులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగినంత సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ తెలిపారు. శైవక్షేత్రాల వద్ద నిర్వహించే ఉత్సవాలు, తిరునాళ్ళు, రథోత్సవాలు, ఘాట్లు మరియు తీర ప్రాంతాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఆలయ ప్రవేశ మార్గాలు, క్యూ లైన్లు, ఎంట్రీ/ఎగ్జిట్ గేట్ల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఉత్సవాల సమయంలో దొంగతనాలు, అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా ప్రత్యేక బృందంతో నిఘా ఏర్పాటు చేశామన్నారు. పండగ కార్యక్రమాలు ప్రశాంతగా జరిగేలా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలన్నారు. దేవాదాయ, అన్ని శాఖల సమన్వయముతో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. తోపులాట చోటు చేసుకోకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. వాహనాల పార్కింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, ట్రాఫిక్ సమస్యలు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు ఏమైనా ఉంటే భక్తులు వెంటనే స్థానిక పోలీసులకు లేదా 112 ద్వారా తెలియపరచాలని సూచించారు.

ఇస్కపల్లి శివాలయంలో పూజలో పాల్గొన్న బీద రవిచంద్ర

అల్లూరు,ఫిబ్రవరి25,ప్రభాతవార్త: మహాశివరాత్రి సందర్భంగా అల్లూరు మండలంలోని ఇస్కపల్లి లోని అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ప్రత్యేక పూజలు నిర్వహించారు మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా ఉదయాన్నే స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అనంతరం సాయంత్రం వేళ బీద రవిచంద్ర బీద గిరిధర్ కుటుంబ సభ్యులు స్వామి వారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పలగాటి శ్రీని వాసులు రెడ్డి అంబటి రాజేంద్ర దాసరి వెంకటేశ్వర్లు తోట శ్రీహరి ముంతా రమేష్ కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు

పదో తరగతి విద్యార్థి జీవితంలో కీలకం

కోవూరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : విద్యార్థి జీవితంలో 10వ తరగతి అనేది అత్యంత కీలకమని ఈ దశలోనే ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని మండల విద్యాశాఖ అధికారి 2 వైచెంచు లక్ష్మమ్మ తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు పంచాయతీ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని తల్లి తండ్రులఆశయాలుకు అనుగుణంగాదానిని సాధించే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు రెయిన్బో పాఠశాల యాజమాన్యం కరస్పాండెంట్ ఎం సుబ్రహ్మణ్యం ఈ పాఠశాల విద్యార్థుల పట్ల ఉన్న ప్రత్యేకమైన మకారంతో పరీక్షలకు సంబంధించిన మెటీరియల్స్ పంపిణీ చేయడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు దాత ఇచ్చిన ఈ సౌకర్యాన్ని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రిటైర్డ్ఎంపీడీవో జయరామయ్య. గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధారాణి లు పలు సూచనలు చేశారు అనంతరం విద్యార్థులకు పరీక్షల కు సంబంధించిన జామెంట్రీ బాక్స్ ప్యాడ్ పెన్సిల్లు పెన్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

టీమ్ ఇండియాకు శుభాకాంక్షలు తెలిపిన కావలి ఎమ్మెల్యే దగుమాటి

"ఐ లవ్ ఇండియా... ఐ లవ్ కావలి" అన్న దగుమాటి

కావలి, ఫిబ్రవరి25 ప్రభాతవార్త : ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ఇండియా పాకిస్తాన్‌పై ఘనవిజయం సాధించినందుకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి భారతజట్టుకు అభినందనలు తెలిపారు. సమిష్టి ప్రదర్శనతో పాకిస్తాన్‌లను ఓడించి అంతర్జాతీయస్థాయిలో దేశఖ్యాతిని టీమ్ఇండియా ఇనుమడింపచేసిందన్నారు. "ఐ లవ్ ఇండియా... ఐ లవ్ కావలి" అని దగుమాటి అన్నారు. తనదైన బ్యాటింగ్‌తో వందపరుగులు సాధించి అద్భుత ప్రదర్శనచేసిన విరాట్‌కోహ్లి గర్వకారణంగా నిలిచారన్నారు. భారతజట్టు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఎమ్మెల్యే దగుమాటి కోరారు.

ప్రధాన మంత్రి టీబీ ముక్త పంచాయతీలుగా ఎంపికైన ఊచగుంటపాలెం, వెలుపోడు

దగదర్తి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త : దగదర్తి మండల పరిధిలో ప్రధాన మంత్రి టీబీ ముక్త పంచాయతీలుగా ఊచగుంటపాలెం గ్రామం, వెలుపోడు గ్రామం ఎంపికయ్యాయని అదనపు జిల్లా వైద్యాధికారి ఖాదర్ వల్లి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన స్థానిక ప్రభుత్వ వైద్యాధికారి ఏ.అఖిలతో కలిసి ఆ గ్రామాలను సందర్శించి హెల్త్ క్లీనిక్ రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన టీబీ పరీక్షలు, చికిత్స పూర్తి చేయడం, రోగులకు పోషకాహారం నిమిత్తం వారి ఖాతాలకు నెలకు రూ.500లు చొప్పున జమ చేయడం, క్రమం తప్పకుండా మందులు వాడటం, పోషకాహారంతో కూడిన ఫుడ్ బాస్కెట్‌లు ఇవ్వడం వంటి కార్యక్రమాలు నూరుశాతం పూర్తి చేసినందుకు ఈ రెండు పంచాయతీలు ప్రధానమంత్రి టీబీ ముక్త పంచాయతీలుగా ఎంపికయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అఖిల మాట్లాడుతూ ప్రజల టొబాకో గుట్కా పాన్ వంటి వాటికి దూరంగా ఉండాలని వాటి భారిన పడి వారు బాధపడటం కాకుండా వారి మీద ఆధారపడే వాళ్లని కూడా ఇబ్బందులు పెడుతున్నారని తెలుసుకుని వాటికి దూరంగా ఉండటం మంచిది అని ఎవరికైనా దగ్గు ఎక్కువ రోజులు ఉన్న నిర్లక్ష్యం చేయకుండా వెంటనే గళ్ళ పరీక్ష చేయించుకోవాలని ప్రభుత్వ వైద్యశాలలో ఉచితంగా మందులు ఇస్తారని తద్వారా తొందరగా కోలుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమానికి ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇదే పాఠశాలలో చదివినందుకు గర్వంగా ఉంది

కలువాయి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : ఈగ్రామంలో పుట్టి పెరిగి ఇదే పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసినందుకు చాలా గర్వంగా ఉందంటు మాజీ ఎంఎల్సి మాదాసు గంగాదరం విద్యార్థులనుద్దేశించి అన్నారు. మండలం లోని కుల్లూరు ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన సరస్వతీ పూజా కార్యక్రమంలో మాదాసు గంగాధరం నళినమ్మ దపంతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థులు చక్కని నడవడికతో విద్యను అభ్యసించి కన్నవారికి, పుట్టిన వూరికి మంచి పేరు ప్రతిష్ట తీసుకొని రావాలని ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాదాసు మాట్లాడారు ముందుగా పాఠశాల నందు సరస్వతీ పూజా కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పలు విద్యా సామాగ్రిని మాదాసు దంపతులు అందజేశారు.ఈకార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ,గ్రామస్తులు పాల్గొన్నారు.

హోరాహోరీగా ఎడ్ల బండ్ల పోటీలో పొద్దుటూరు

కొడవలూరు(విడవలూరు), ఫిబ్రవరి 25, ప్రభాతవార్త : మండలంలోని గండవరం క్షేత్రంలో జరుగుతున్న శ్రీ ఉదయ కాళేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఎడ్లబండ్ల ప్రదర్శన పోటీలు రాష్ట్ర పౌర సరఫరా శాఖ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, నారాయణ ఇంజనీరింగ్ కళాశాలల సి ఇ ఓ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ పోటీలకు 9 జతల ఎడ్లు పాల్గొన్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన పోటీలను గ్రామంలోని చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని తిలకించారు. ఈ పోటీలలో ప్రొద్దుటూరు ఎడ్లు ప్రథమ స్థానం సాధించారు. ద్వితీయ స్థానంలో తాటిపర్తి, తృతీయ బహుమతి పల్నాడు, నాల్గవ స్థానం బాపట్ల సాధించాయి. పోటీలలో పాల్గొన్న ప్రతి జట్టుకు పది వేల రూపాయలు ప్రత్యేక బహుమతులు నిర్వాహకులు అందచేశారు. అంపైర్లుగా చింతల చెరువురు శ్రీనివాసులు రెడ్డి, యాంకర్ వల్లెల వెంకట రమణారెడ్డి, వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి, శివాలయం ఛైర్మన్ ఆలం మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో సత్తా చాటిన రావూస్ విద్యార్థులు

నెల్లూరు,ఫిబ్రవరి25 ప్రభాతవార్త-విద్య : విక్రమసింహపురి యూనివర్శిటీ విడుదల చేసిన డిగ్రీ మూడవ సెమిస్టర్ ఫలితాల్లో నగరంలోని స్థానిక రావూస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచి సత్తా చాటారు. బిఎస్సీ కెమిస్ట్రీలో బి.సంధ్య 98శాతం, బిసిఏ డేటా సైన్స్‌లో నందిని 98శాతం, బిబిఏలో గీతిక 96శాతం, బిసిఏ కంప్యూటర్స్‌లో లక్ష్మీప్రియ 95శాతం,బికాం కంప్యూటర్స్‌లో రేష్మ, సుప్రజలు 93శాతం,బిఎస్సీ కంప్యూటర్స్‌లో మౌనిక 91శాతం సాధించి ప్రతిభ కనపరిచారు.ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ వై.కోటేశ్వరరావు మాట్లాడుతు తమ విద్యార్థులు ఈ ఫలితాల్లో 99శాతం ఉతీర్ణత సాధించటం గర్వకారణమన్నారు. ఇంతటి విజయాలు సాధించేందుకు కృషిచేసిన వారికి అభినందనలు తెలిపారు. డైరెక్టర్ శివసంకేత్ మాట్లాడుతు తమ విద్యార్థులను అన్నీ రంగాల్లో రాణించే విధంగా శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. అలాగే అందరు విద్యార్థులు ఉద్యోగులుగా మారాలన్న ఉద్దేశ్యంతో ప్రాంగణ ఎంపికలను నిర్వహించి వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించటం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం ర్యాంకులు సాధించిన వారికి పుష్పగుచ్చాలు అందించి అభినంధించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సీఈఓ ఎన్.శివారెడ్డి, డీన్ సుందర్, ప్రిన్సిపాల్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.